నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రంగారెడ్డి

సోమవారం 9 అక్టోబర్ 2023
MONDAY, OCTOBER 9, 2023
RANGAREDDY
పేజీలు PAGES : 12




కందుకూరు : సార్లరావులపల్లితండాలో మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి

# ఢిల్లీ పార్టీలు మనకు అవసరమా..?

- కాంగ్రెస్, బీజేపీలను నమ్మొద్దు
- వారికి ఎన్నికలప్పుడే ప్రజలు గుర్తుకొస్తారు
- సీఎం కేసీఆర్ తీసుకున్న చర్యలతో దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ
- వందేండ్ల ప్రగతిని పదేండ్లలో చూపిన ఘనత ఆయనదే
- కందుకూరు, చేవెళ్ల మండలంలోని మల్కాపూర్, చేవెళ్ల మండల కేంద్రం, మొయినాబాద్ మండలంలోని సురంగల్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

**మంత్రులు సబితాఇంద్రారెడ్డి, పట్నం మహేందర్‌రెడ్డి**

ఢిల్లీ పార్టీలు మన రాష్ట్రానికి అవసరమా అని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి, రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు, గనులు, భూగర్భ వనరుల శాఖల మంత్రి డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం కందుకూరు మండలంలోని సార్లరావులపల్లి తండాలో రూ.2.50 కోట్లతో నిర్మించిన సీసీ రోడ్లు, నూతన గ్రామ పంచాయతీ భవనం, ఫంక్షన్‌హాళ్లకు మంత్రి సబితారెడ్డి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అక్కడే మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. అదేవిధంగా చేవెళ్ల మండలంలోని మల్కాపూర్ గ్రామంలో బీటీ, సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, వైకుంఠధామం, పల్లెప్రకృతివనం, మొయినాబాద్ మండలంలోని సురంగల్‌లో రూ.25 లక్షలతో వేసిన సీసీ రోడ్డు.. చేవెళ్ల మండల కేంద్రంలో మినీ స్పోర్ట్స్ స్టేడియం, ఎంపీడీవో నూతన కార్యాలయ భవనాలను ఎంపీ రంజిత్‌రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ తీగల అనితారెడ్డి ఎమ్మెల్యే కాలె యాదయ్యలతో కలిసి మంత్రి మహేందర్‌రెడ్డి ప్రారంభించారు. చేవెళ్లలోని షాబాద్ చౌరస్తా నుంచి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ఢిల్లీ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్‌లను నమ్మొద్దని ప్రజలకు సూచించారు. ఎన్నికలప్పుడే ఆ పార్టీల నాయకులకు ప్రజలు గుర్తుకు వస్తారన్నారు. సీఎం కేసీఆర్ తీసుకున్న చర్యలతో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. సంక్షేమ పథకాలు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అందుతున్నాయన్నారు. వందేండ్ల ప్రగతిని పదేండ్లలో చూపిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. రాష్ట్రాభివృద్ధి సీఎంతోనే సాధ్యమని.. జరిగిన ప్రగతిని గుర్తించి బీఆర్‌ఎస్ పార్టీని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలు, బీఆర్‌ఎస్ శ్రేణులకు సూచించారు.

-చేవెళ్ల రూరల్ / చేవెళ్లటౌన్, మొయినాబాద్, అక్టోబర్ 8



చేవెళ్ల రూరల్ : మల్కాపూర్ గ్రామంలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మంత్రి మహేందర్‌రెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య

సెంటర్ స్ప్రెడ్‌లో..

- దూకుడు మీదున్న బీఆర్‌ఎస్ పార్టీ
- నిత్యం ప్రజల మధ్యే ఉంటున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

# హస్తం నిస్తేజం..

8

## కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో లొల్లి

- గ్రూపులుగా విడిపోయిన నాయకులు
- ఎవరికి వారే..యమునా తీరే..

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గ్రూపు రాజకీయాలతో సతమతమవుతున్నది. టికెట్ కోసం ఏకంగా ఏడుగురు పోటీపడుతున్నారు. ఒకరు రేవంత్ వర్గీయులైతే.. మరొకరు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఇంకొకరు సిట్టింగ్ ఎంపీ కోమటిరెడ్డి వర్గీయులు. పెద్దల ఆశీర్వాదం తనకే ఉందని.. కాంగ్రెస్ అభ్యర్థిగా తానే ఫైనల్ అయినట్లు ఎవరికి వారు చెప్పుకొంటున్నారు. నేతలకు ఒకరంటే ఒకరు పొసగడం లేదు. క్యాడర్ సైతం ఎవరికి వారుగా చీలిపోయింది. వేర్వేరుగా పార్టీ కార్యక్రమాలను చేపడుతున్నారు. టికెట్ రేసులో ఉన్నవారిలో కొందరు పీసీసీలో కీలక పదవుల్లో ఉన్నప్పటికీ.. ఏనాడు కూడా పార్టీని ఏకతాటిపైకి తెచ్చే ప్రయత్నం చేయలేదు. తీరా.. ఎన్నికల వేళలోనూ ఇదే పరిస్థితి కొనసాగుతుండడంతో క్యాడర్‌ను అయోమయానికి గురి చేస్తున్నది. కాగా.. అధికార బీఆర్‌ఎస్ పార్టీలో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉన్నది. పార్టీ నాయకులు, కార్యకర్తలు జోష్‌లో ఉన్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ నిత్యం ప్రజల మధ్యనే ఉంటున్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తున్నారు. గతంలో చేపట్టిన పనులకు ప్రారంభోత్సవాలు చేయడంతోపాటు కొత్త పనులకు శంకుస్థాపనలు చేస్తున్నారు.

-రంగారెడ్డి, అక్టోబర్ 8(నమస్తే తెలంగాణ)



ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు

8

# ఐదేండ్లకోసారి వచ్చే వారిని నమ్మొద్దు

- ఎన్నికలప్పుడే కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రజలు గుర్తుకొస్తారు
- అభివృద్ధి చేసే వారికి ఓటు వేయండి
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి
- వివిధ పార్టీల నుంచి జోరుగా బీఆర్‌ఎస్ పార్టీలోకి చేరికలు